

జీహెచ్ఎంసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని ఎల్బీనగర్ సర్కిల్ అధిగమించినందుకు సర్కిల్ ఉప కమిషనర్ సేవా ఇస్లావత్‌ను, ఏఎంసీ సకినా ఫాతిమాలకు కమిషనర్ ఇలంబర్తి ప్రశంసా పత్రంతో సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు అనురాగ్ జయంతి, రఘుప్రసాద్, ఉపేందర్‌రెడ్డి, అశోక్‌సామ్రాట్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు. - ఎల్బీనగర్, ఆంధ్రజ్యోతి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : లచ్చిరెడ్డి

వనస్థలిపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. మైల్‌స్టోన్ కాలనీ విద్యుత్ లోవోల్టేజీ సమస్యలపై కార్పొరేటర్ కాలనీవాసులతో విద్యుత్ ఏడీ రామచంద్రయ్యను శుక్రవారం కలిశారు. ప్రజలు ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఏడీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీవాసులు కార్పొరేటర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సునీల్ పాల్గొన్నారు.

అమ్మవారి దయ అందరిపై ఉండాలి: పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్‌లోని మిధాని టౌన్‌షిప్ కాలనీలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి చల్లని దయ అందరిపైనా ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రాముగౌడ్, గిరిముదిరాజ్, చింటూ, ఆంజనేయులు, శ్రావణ్, విష్ణు, అమిత్, వినయ్, వసంత్, సాయి, సిద్ధు పాల్గొన్నారు.

తెలంగాణ పార్కును సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

కొత్తపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ఎల్‌కాలనీ సమీపంలో గల తెలంగాణ పార్కును జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ(యూబీడీ) హార్టీకల్చర్ విభాగం వారు సుందరంగా తీర్చి దిద్దుతున్నారని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన పార్కును సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.35లక్షల వ్యయంతో పార్కులో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలు పార్కులో సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూబీడీ హార్టీకల్చర్ విభాగం మేనేజర్ సత్యనారాయణ, ఎస్ఆర్ఎల్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్, నాగేశ్వర్‌నగర్‌కాలనీ అధ్యక్షుడు రాంనాథ్‌రెడ్డి, నాయకులు అక్షయ్‌సింగ్, రాజేష్, ఠాకూర్ అశ్విన్‌సింగ్ పాల్గొన్నారు.

మిధానీలో నేడు డయల్ యువర్ డీఎం

చంపాపేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కంచన్‌బాగ్‌లోని మిధాని బస్‌డిపోలో శనివారం సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు ప్రయాణికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం విజయ్‌కుమార్ తెలిపారు. మిధాని బస్‌డిపో పరిధిలోని ఆయా కాలనీలు, బస్తీలలోని ఆర్టీసీ ప్రయాణికులు తమ సమస్యలను సెల్ నెం. 9959226139కు ఫోన్ ద్వారా తెలుపవచ్చని డీఎం కోరుచున్నారు.

హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

వనస్థలిపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వనస్థలిపురంలోని లక్ష్మీగణపతి ఆలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బుద్దోలు అశోక్‌కుమార్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆలయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, సూక్తహోమం, ఆకుపూజ అనంతరం సాయంత్రం స్వామివారికి భారీ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వైస్‌చైర్మన్లు కంచి కృష్ణమోహన్, మిట్టా రామ్మోహన్, లక్ష్మారావు, బాలేశ్వర్, బ్రహ్మాచారి, అశోక్‌కుమార్, సులోచనమ్మ పాల్గొన్నారు.

చంపాపేట : హనుమజ్జయంతిని పురస్కరించుకొని చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో శనివారం ధ్యానాంజనేయస్వామికి నిర్వహించనున్న ప్రత్యేక సింధూర అభిషేకం, అర్చనలు, ఆకుపూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ మాజీ చైర్మన్ నల్లా రఘుమారెడ్డి కోరారు. అనంతరం నిర్వహించనున్న హనుమాన్ ర్యాలీలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలో ముస్లింలు

సైదాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం సైదాబాద్‌లో ముస్లింలు నిరసన ప్రదర్శన చేశారు. ఉజలేషా మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలనంతరం ముస్లింలు నల్ల జెండాలు, ప్లకార్డులు పట్టుకుని ఇంక్విలాబ్ జిందాబాద్, గోబ్యాక్ ఆర్ఎస్ఎస్ అంటూ బీజేపీకి వ్యతిరేక నినాదాలు చేశారు. బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, మతానికి వ్యతిరేకమని అన్నారు. ఈ బిల్లు వక్ఫ్ భూములను కాజేయడానికి కుట్రయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం

హయత్‌నగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ కొహెడ సూరవరం కాలనీలో కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి హాజరై కిసాన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఆలిండియా కిసాన్ సభ ఆవిర్భవించి 89 సంవత్సరాలు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చల్లా నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, ఎల్లేస్, అనీల్, రేఖా, అండాలు, అంజమ్మ, వెంకటమ్మ, ఫాతిమా, జహంగీర్, మల్లయ్య పాల్గొన్నారు.

ఇద్దరు మహిళల అదృశ్యం



లక్ష్మీప్రసన్న

వనస్థలిపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌కు చెందిన శింగు లక్ష్మీప్రసన్న(36) తన భర్త హరిబాబుతో కలిసి జీవనం సాగిస్తున్నారు. మానసిక పరిస్థితి సరిగా ఉండని లక్ష్మీప్రసన్న శుక్రవారం తన ఇంటి నుంచి బయటకు వెళ్లింది. విషయం తెలుసుకున్న భర్త హరిబాబు ఎంతవెతికినా ఆచూకీ లభించకపోవడంతో వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఫోన్. 8712662637, 8712662300, 8712662278లకు తెలియజేయాలని కోరారు.

శ్రీకృష్ణనగర్‌లో..



సరిత

ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం డివిజన్ శ్రీకృష్ణనగర్‌కు చెందిన నాగవరం సరిత(35) తన భర్త నాగేశ్వర్ రావుతో కలిసి జీవనం సాగిస్తుంది. కాగా ఈనెల 10న(గురువారం) వనస్థలిపురం ఇంజనీరింగ్ కాలనీలో నివాసముండే సరిత తన తమ్ముడు అనిల్ ఇంటికి వెళ్లింది. అనంతరం ఇంట్లో ఎవరికి చెప్పకుండా శుక్రవారం బయటకు వెళ్లింది. ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో సరిత భర్త నాగేశ్వర్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ లభించిన వారు ఫోన్. 8712662637, 8712662300, 8712662278లకు తెలియజేయాలని కోరారు.



బాలాపూర్ చౌరస్తాలో పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి



హస్తినాపురం శ్రీరమణకాలనీ జడ్పీరోడ్ వై జంక్షన్‌లో జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



అంబేడ్కర్, పూలే, బీపీ మండల్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఇతర నేతలు



ఎల్బీనగర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

ఘనంగా జ్యోతీరావుపూలే జయంతి వేడుకలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సమాజంలో చదువు విషయంలో వివక్షకు గురైన మహిళలకు విద్య అందించడానికి పోరాటం చేసి, వారికి అక్షర జ్ఞానం కల్పించిన మహానేత జ్యోతీరావుపూలే అని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బాలాపూర్ చౌరస్తాలోని పూలే విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మీర్‌పేట్ చౌరస్తాలో బహుజన ఐక్యవేదిక ప్రతినిధి దాసరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కమిషనర్ జ్ఞానేశ్వర్, ఐక్య వేదిక అధ్యక్షుడు పల్లె పాండుగౌడ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

హస్తినాపురంలో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: హస్తినాపురం డివిజన్‌లోని శ్రీరమణ కాలనీ జడ్పీరోడ్‌లోని వైజంక్షన్‌లో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, నాయకులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో...

ఎల్బీనగర్: జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హయత్‌నగర్ ఏఎంసీ దినేష్‌సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ బలరాం, సూపరింటెండెంట్ పవిత్ర, టీఈలు ఎండీ జావెద్ పాల్గొన్నారు.

మన్సూరాబాద్: పూలే జయంతి వేడుకలను ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తపేట: పూలే జయంతి వేడుకలను కొత్తపేట్ డివిజన్ పరిధి న్యూనాగోల్‌లోని ఎస్ఏ డాంగే భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట్ డివిజన్ రాజీవ్ గాంధీనగర్ ఫేజ్-2లో నిర్వహించిన ఉత్సవాల్లో కార్పొరేటర్ నయకోటి పవన్‌కుమార్ పాల్గొని పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అబ్దుల్లాపూర్‌మెట్: పూలే జయంతి వేడుకలను సీపీఐ ఆధ్వర్యంలో కుంట్లూర్ ఆర్ఎన్ఆర్ కాలనీ ఫేజ్-3లో నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొత్తపేటలోని బీజేఆర్ భవన్‌లో వేడుకల్లో మధుయాష్కీగౌడ్

ఎల్బీనగర్: పేదవర్గాలకు విద్యా ఉద్యోగ తదితర అన్ని రంగాలలో సమాన అవకాశాలు లభించినప్పుడే పూలేకు నిజమైన నివాళి అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. కొత్తపేటలోని బీజేఆర్‌భవన్‌లో పూలే, బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు, బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పూలే సాగించిన పోరాటం చాలా గొప్పదన్నారు. మహనీయుల జయంతిలు, వర్ధంతులు, విగ్రహాల ఏర్పాటు కాకుండా సమాజంలో సమాన హక్కులు, అవకాశాల కోసం వారు చేసిన పోరాటాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో నాయకులు జైహింద్‌గౌడ్, చామకూర రాజు, రఘురామ్‌నేత, లింగంగౌడ్, దాము మహేందర్‌యాదవ్, కోల జనార్దన్, ఉపేంద్ర, కేవీగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లోని పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆకిటి బాల్‌రాజ్‌ముదిరాజ్, ఎర్ర రవీందర్, పారంద స్వామి



రాజీవ్‌గాంధీనగర్ ఫేజ్-2లో పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు



మీర్‌పేట్‌లో పూలేకు నివాళులర్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కమిషనర్ జ్ఞానేశ్వర్, బహుజన ఐక్య వేదిక ప్రతినిధులు పాండుగౌడ్, బాబు తదితరులు



జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, ఉద్యోగులు

మన్సూరాబాద్ టూ పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించండి

● కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చిన ఎంపీ ఈటల



కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

హయత్‌నగర్/మన్సూరాబాద్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పూర్వం నుంచి ఉన్న మన్సూరాబాద్ టూ పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆ రోడ్డుకు అడ్డంగా గోడను నిర్మించిందని ఎంపీ ఈటల కేంద్ర మంత్రికి వివరించారు. గోడను తొలగించినట్లయితే రోడ్డు నిర్మాణానికి వీలు కలుగుతుందని తెలిపారు. అందుకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. నాగోల్ నుంచి గౌరెల్లి ఔటర్ రింగురోడ్డు వరకు ఉన్న రేడియల్ రోడ్డుకు కనెక్టు చేయాలని ఆయన కోరారు. దీంతో రెండు గ్రామాల మధ్య దూరం తగ్గుతుందని పోచంపల్లి పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు త్వరగా నగరానికి చేరుకుంటారని ఈటల తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేంద్రమంత్రికి ఎంపీ ఈటల వినతిపత్రం ఇవ్వడం పట్ల మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కబ్జాదారుల నుంచి ఇందిరమ్మసాగర్, వేముల కత్వను రక్షించండి

● సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య



మట్టితో నింపుతున్న వేముల కత్వా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను పరిశీలిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య, ఆ పార్టీ నేతలు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని ఇందిరమ్మసాగర్, వేముల కత్వా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జా నుంచి రక్షించాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. అనాజ్‌పూర్‌లో జీనియస్ డెవలప్‌మెంట్ పేరుతో చేస్తున్న లేఅవుట్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల నుంచి వేస్తున్న రోడ్లను సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులను అక్కడికి పిలిపించి జరుగుతున్న పనులను నిలిపివేయించారు. అనంతరం యాదయ్య మాట్లాడుతూ హెచ్ఎండీఏ, నాలా కన్వెన్షన్, ఇరిగేషన్, మైనింగ్‌శాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా జీనియస్ డెవలప్‌మెంట్ పేరుతో సుమారు 300 ఎకరాల్లో లేఅవుట్ చేస్తున్నారని తెలిపారు. మైనింగ్ అనుమతులు లేకుండా పెద్ద గుట్టలను బ్లాస్టింగ్ చేస్తున్నారని ఆ భారీ శబ్దంతో గ్రామస్థులు భయాందోళనకు గురౌతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మసాగర్, వేముల కత్వా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నుంచి పెద్ద బండరాళ్లను వేసి రోడ్లు వేస్తున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికార పార్టీ అండదండలతోనే ఈ తతంగం నడుస్తోందన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో అక్రమంగా రోడ్లు వేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కబ్జాదారుల నుంచి భూమిని రక్షించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహ, ముత్యాలు, కావలి జంగయ్య, శివకుమార్, లింగస్వామి, శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, బాల్‌రాజ్, ఐలయ్య, ప్రణయ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు : వారం రోజుల పాటు హోరాహోరు ప్రచారాలతో సాగిన రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్ష పదవికి జిల్లా రమేష్, ప్రతాప్‌రెడ్డి, బర్ల సునీత, విప్లవ్‌రెడ్డిలు పోటీపడగా ప్రధాన కార్యదర్శి పదవికి రవికుమార్, జూపల్లి నరేష్, కార్తిక్‌లు పోటీ చేశారు. కాగా శుక్రవారం జిల్లా కోర్టుల ఆవరణలో జరిగిన పోలింగ్‌లో 4,500 మంది సభ్యులకు గాను 2,359 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం వరకు పోలింగ్ జరుగగా రాత్రి కౌంటింగ్ ప్రారంభమైంది.

ఘనంగా వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవాలు

చంపాపేట : బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ శతజయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్‌లోని గ్రీన్‌ల్యాండ్స్ కాలనీలో బీజేపీ యాక్టివ్ మెంబర్స్‌తో సంస్థాగతంగా బీజేపీ అభివృద్ధి, పరివర్తన, వికసిత్ భారత్ వైపు ప్రయాణం, చర్చ, బైక్‌ర్యాలీ, స్వచ్ భారత్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరయ్యారు. స్వచ్ భారత్‌లో భాగంగా భూపేష్‌గుప్తానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చీపురుతో ఆయన పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాలలో ప్రధాని మోదీ నేతృత్వంలో ఎంతో మార్పు చెం దిందన్నారు. మహాత్మాజ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, మాధవరెడ్డి, నరేష్‌యాదవ్, రాజుగౌడ్, కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిదర్‌రెడ్డి, సోమిరెడ్డి, మహేందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, చందు, సత్యనారాయణ, రాఘవేందర్‌యాదవ్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉప్పలమ్మా.. అక్రమాలకు అడ్డుకట్ట వేయమ్మా

అధికారులకు మంచి బుద్ధి ప్రసాదించమ్మా..

● అమ్మవారికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నేతలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): 'ఉప్పలమ్మా.. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో విచ్చలవిడిగా చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయమ్మా.. అధికారులకు మంచి బుద్ధి ప్రసాదించమ్మా'.. అని కార్పొరేషన్‌కు చెందిన బీజేపీ నేతలు అమ్మవారిని వేడుకున్నారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ బడంగ్‌పేట్‌శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్పొరేషన్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి, కార్యాలయం ఆవరణలోని ఉప్పలమ్మ ఆలయంలో అమ్మవారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బడంగ్‌పేట్‌లో అవినీతి, అక్రమాలు పేట్రేగిపోయాయని, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలు, చెరువుల ఎఫ్‌టీఎల్ స్థలాలు, నాలాలు, రోడ్లు కబ్జాకు గురవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పలు కాలనీల్లో ఎస్ఎన్‌డీపీ నాలా ఏళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానికులు పడరాని పాట్లు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆయా అంశాలపై అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని, అభివృద్ధిపై అధికారులు శ్రద్ధ పెట్టేలా వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో పార్టీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు నడికుడ యాదగిరి, వెంకట్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం సంపత్‌రెడ్డి, రేసు నర్సింహారెడ్డి, కుంటి భాస్కర్, సురేందర్‌రెడ్డి, సైదులు, రాజ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్, ప్రవీణ్‌గౌడ్, మహేందర్, బాపనయ్య పాల్గొన్నారు.

శ్రీరాముడి ఫ్లెక్సీ తొలగింపుపై నిరసన

శ్రీరామనవమి, హనుమాన్ శోభాయాత్రను పురస్కరించుకుని బడంగ్‌పేట్ పాత గ్రామ పంచాయతీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీరాముడి ఫ్లెక్సీ బ్యానర్‌ను మునిసిపల్ సిబ్బంది తొలగించడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శోభాయాత్ర ముగియక ముందే ఎలా తొలగిస్తారని అధికారుల తీరుపై మండి పడ్డారు. బ్యానర్ తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఆఫీస్ మెట్లు ఎక్కనోళ్లు యూనియన్‌కు రాజీనామా చేస్తున్నామనడం హాస్యాస్పదం

ఎల్బీనగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై అవగాహన లేనోళ్లు.. యూనియన్ ఆఫీస్ మెట్లు ఎక్కనోళ్లు యూనియన్‌కు రాజీనామా చేస్తున్నామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉన్నదని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీంపాష, మేకల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ యూనియన్ క్రియాశీల వ్యవహారాలతో సంబంధంలేని వారు టీయూడబ్ల్యూజే-ఐజేయూ యూనియన్ పేరు వాడుకోవడం సరికాదన్నారు. ఇంత వరకు యూనియన్‌లో ఏ మీటింగ్‌కు రానోళ్లు మరో యూనియన్‌లోకి వెళ్లి జర్నలిస్టులకు ఏమో చేస్తామని ప్రకటించడం వింతగా ఉందన్నారు. యూనియన్ అంటే అవగాహన లేనోళ్లు, మహాసభలు అంటే తెలియనివాళ్లు అధికారమార్పిడి ఏజెండాగా మహాసభలు అని ప్రకటనలు చేసినవారు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదన్నారు. ఎవరు ఎవరి యూనియన్‌లో ఎవరిని ఆహ్వానించారో తెలియని తికమక పరిస్థితి ఆ సమావేశంలో దాపురించిందన్నారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూలో సదరు జర్నలిస్టులకు సభ్యత్వమే లేదన్నారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూ గురించి మాట్లాడే స్థాయి వాళ్లది కాదన్నారు.

పోలీసుల అదుపులో విద్యార్థి మృతికి కారకుడు

అబ్దుల్లాపూర్‌మెట్ : కారుతో బైక్‌ను ఢీకొట్టి బీ ఫార్మసీ విద్యార్థి మృతికి కారకుడైన నిందితుడిని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం రాత్రి నగర శివారు పెద్దఅంబర్‌పేట్ ఓఆర్ఆర్ కొహెడ సర్వీసు రోడ్డులో బీ ఫార్మసీ విద్యార్థిని స్పందన స్నేహితుడు సాయికుమార్‌తో కలిసి బైక్‌పై వెళ్తుంది. విజయవాడ మంగళగిరికి చెందిన ప్రదీప్‌వర్మ(ప్రైవేటు వ్యాపారి) కారులో నగరానికి వస్తున్నాడు. పెద్దఅంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ వద్ద ఓఆర్ఆర్ ప్రధాన రోడ్డు ఎక్కాల్సిన అతడు దారి తప్పి కొహెడ సర్వీసులో ముందుకు వెళ్లాడు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత దారి తప్పినట్లు గుర్తించిన అతడు కారును వెనక్కు మళ్లించి తిరిగి ఔటర్ వైపుకు వస్తున్నాడు. అదే సమయంలో బైక్‌పై స్పందన, సాయికుమార్ కొహెడ వైపుకు వెళ్తున్నారు. ప్రదీప్‌వర్మ నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ఎదురుగా వస్తున్న స్పందన, సాయికుమార్ బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో స్పందన తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. సాయికుమార్ తీవ్ర గాయాలకు గురయ్యాడు. రాత్రి సమయం కావడం.. ఇతరులు ఎవ్వరు చూడకపోవడంతో కారును ఆపకుండా విజయవాడ జాతీయ రహదారిపై నగరం వైపుకు మళ్లించాడు. కారు చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోకి చేరుకోగానే ఆగిపోయినట్లు సమాచారం. దాంతో భయాందోళనకు గురైన ప్రదీప్‌వర్మ చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పాడు. దీంతో ఆ పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు కారుతో పాటు ప్రదీప్‌వర్మను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం ఇరువర్గాల వారు చర్చలు జరుపుకున్నట్లు సమాచారం.

ఇంటి నిర్మాణం విషయంలో గొడవ.. వ్యక్తిపై దాడి

సరూర్‌నగర్ : ఇంటి నిర్మాణం సందర్భంగా పక్కింట్లో సిమెంటు, ఇసుక తదితర బిల్డింగ్ మెటీరియల్ పడుతుండడంతో.. అవి పడకుండా చర్యలు తీసుకొమ్మని సూచించిన వ్యక్తిపై సదరు ఇంటి యజమాని దాడి చేసిన సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇక్కడి 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ భర్త సిద్దాల శ్రీశైలం ఇటీవల ఇంటి నిర్మాణం చేపట్టారు. కాగా నిర్మాణం సమయంలో పక్కింట్లో దుమ్మూ ధూళి పడుతుండడంతో ఆ ఇంట్లో నివసించే ఆంజనేయులు శ్రీశైలంతో గొడవ పడ్డాడు. దాంతో ఇరువురి మధ్య మాటామాటా పెరగడంతో శ్రీశైలం, అతడి అనుచరులు ఆంజనేయులుపై దాడి చేసి గాయపరిచారు. దీనిపై బాధితుడు మీర్‌పేట్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. తనతో అనవసరంగా గొడవకు దిగి అవాస్తవాలతో తనపై ఫిర్యాదు చేసిన ఆంజనేయులుపై చర్యలు తీసుకోవాలని శ్రీశైలం సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులు స్వీకరించి విచారణ జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.